స్వగ్రామానికి వలసజీవి మృతదేహం

మేడిపల్లి, ఏప్రిల్ 20: మేడిపల్లి మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన నిమ్మ రాజశేఖర్ (36) ఈనెల 3న సౌదీలో గుండెపోటుతో మృతి చెందాడు. కాగా, సౌదీ మిత్రులు శేరు నాగేష్, నిమ్మ రాజేందర్, తేలు నరేశ్, జన్గుల మహేశ్, జిన్నా బాయ్ సుమారు రూ. 3 లక్షలు జమ చేసి రాజశేఖర్ మృతదేహాన్ని స్వగ్రామానికి పంపించారు. శనివారం రాజశేఖర్ మృతదేహాన్ని ఇంటికి చేరుకోగా కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. రాజశేఖర్‌కు భార్య మాధవి, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

మేడిపల్లి, ఏప్రిల్ 20: భీమారం మండలం రాజలింగంపేట గ్రామానికి చెందిన సంకు రాజలింగం ఇటీవల మృతి చెందాడు. కాగా, బాధిత కుటుంబసభ్యులకు మార్కండేయ సేవా సమితి సభ్యులు శనివారం రూ. 5 వేల నగదు అందజేశారు. కార్యక్రమంలో సభ్యులు చేపూరి నాగరాజు, మ్యాకల కిరణ్, కట్కం గంగాధర్, బండారి రమేశ్, బండారి నరేశ్, బండారి మహేశ్, దాసరి బలరాం, వీరబత్తిని శేఖర్, కుందారపు రాము తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

జగిత్యాల రూరల్, ఏప్రిల్ 20: జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన వెంకట్‌రెడ్డి అనారోగ్యంతో హైదరాబాద్‌లోని దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. కాగా, శనివారం ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ లక్ష్మీపూర్ వెళ్లి వెంకట్‌రెడ్డి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. వెంకట్ రెడ్డి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే, పొరండ్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు గంగారాం మృతి చెందగా, బాధిత కుటుంబసభ్యులను ఎమ్మెల్యే పరామర్శించారు. నాయకులు ఆరె రవి, పడిగెల గంగారెడ్డి, నక్క హరీశ్, శేఖర్, మహేశ్ ఉన్నారు.

రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా గంగమల్లేశం

పెగడపల్లి, ఏప్రిల్ 20: తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర సీనియర్ ఉపాధ్యక్షుడిగా నందగిరికి చెందిన పద్మశాలీ సంఘం మండలాధ్యక్షుడు గాజుల గంగమల్లేశంను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీరమోహన్ ఉత్తర్వులు జారీ చేశారు. గంగమల్లేశంను పలువురు అభినందించారు.

కాంగ్రెస్‌కు ఓటు అడిగే హక్కులేదు

కార్యకర్తలతో కలిసి మాట్లాడుతున్న పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

- బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

గొల్లపల్లి, ఏప్రిల్ 20: ఆరు గ్యారెంటీలతో ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు అడిగే హక్కులేదని బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు. గొల్లపల్లి మండలం శ్రీరాములపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగురుతుందని ధీమా వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చినంక 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామన్న కాంగ్రెస్ పార్టీ హామీలను గాలికొదిలి ప్రజలను మోసం చేసిందన్నారు. 100 రోజుల పాలనలోనే ప్రజలు, రైతులు వారి పనితీరును అర్థం చేసుకున్నారని వివరించారు. సాగు నీరు, కరెంట్ లేక పంటలు ఎండిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పింఛన్ దారులకు ఇస్తామన్న రూ. 4 వేలు ఇవ్వకపోగా, రెండునెలలకోసారి సరిగ్గా పింఛన్ ఇవ్వడం లేదన్నారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటుతో గుణపాఠం చెప్పాలని కోరారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నేరెళ్ల గంగా రెడ్డి, నాయకులు బోయపోతు గంగాధర్, జలందర్, సత్యం, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం వెంటనే కొనుగోలు చేయాలి

తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

- క్వింటాల్‌కు రూ.500 చొప్పున బోనస్ ఇవ్వాలి
- బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 20: అకాల వర్షాలతో కొనుగోలు కేంద్రాల్లో తడిసిన వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో తడిసిన వరి ధాన్యాన్ని శనివారం ఆయన రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ, అకాల వర్షంతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి ముద్దయిందని, ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. క్వింటాల్‌కు రూ.500 చొప్పున బోనస్ అందించాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం కుప్పలపై కప్పేందుటార్పాలిన్లు అందుబాటులో ఉంచాలన్నారు. కాంగ్రెస్ మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందన్నారు. ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో అప్పటి సీఎం కేసీఆర్ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూశారన్నారు. ఆయన వెంట సింగిల్ విండో చైర్మన్ బద్ధం గోపి, కో-ఆప్షన్ సభ్యుడు చిన్నారెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దశరథ్‌రెడ్డి, రైతు సంఘం నాయకులు నేమూరి సత్యనారాయణ, తీగల రవీందర్‌రెడ్డి, నోముల రంజిత్‌రెడ్డి, విక్రమ్‌రెడ్డి, జిల్లాల పవన్, రాజేందర్, వాహబ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌సీటీఈ చైర్మన్‌ను కలిసిన తపస్ నాయకులు

ప్రొఫెసర్ యోగేష్ సింగ్‌కు వినతి పత్రం ఇస్తున్న తపస్ నాయకులు

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 20: ఢిల్లీ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్, ఎన్‌సీటీఈ చైర్మన్ ప్రొఫెసర్ యోగేష్ సింగ్‌ను యూనివర్సిటీలో తెలంగాణ రాష్ట్ర నాయకులతో పాటు జగిత్యాల తపస్ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. టెట్‌పై చర్చించారు. ఈ సందర్భంగా తపస్ నాయకులు మాట్లాడుతూ, తెలంగాణలోని ఉపాధ్యాయుల పదోన్నతులకు అడ్డంకిగా ఉన్న టెట్‌కు మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఈ మేరకు ప్రొఫెసర్ యోగేష్ సింగ్‌కు వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో తపస్ రాష్ట్ర అధ్యక్షుడు హన్మంతరావు, ప్రధాన కార్యదర్శి సురేశ్, సహాధ్యక్షుడు నరేందర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వెంకన్న కల్యాణం

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 20: మండలంలోని గోదూర్‌లో గల వేంకటేశ్వర స్వామి ఆలయంలో లక్ష్మీ వేంకటేశ్వరస్వామి కల్యాణాన్ని అర్చకులు చక్రపాణి మాదవాచార్యులు, లక్ష్మణామూర్తి ఆధ్వర్యంలో శనివారం వైభవంగా నిర్వహించారు. ఆలయ, గ్రామాభివృద్ధి కమిటీల ఆధ్వర్యంలో స్వామి వారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. అలాగే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు సతీమణి సరోజన స్వామి వారికి పట్టువస్త్రాలను సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఎన్నికల విధులు పకడ్బందీగా నిర్వర్తించాలి

గదులను పరిశీలిస్తున్న ఎన్నికల వ్యయ పరిశీలకుడు నింజే, అధికారులు

- మోడల్ కోడ్ అమలు చేయాలి
- ఎన్నికల వ్యయ పరిశీలకుడు నింజే

జగిత్యాల, ఏప్రిల్ 20: ఎన్నికల విధులు పకడ్బందీగా నిర్వర్తించాలని నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకుడు డీఎం నింజే అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో శనివారం ఆయన జిల్లా ఎన్నికల అధికారితో కలిసి ఎన్నికల విభాగం అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల వ్యయ పరిశీలకుడు నింజే మాట్లాడుతూ, ఎన్నికల అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని, మోడల్ కోడ్ సక్రమంగా అమలయ్యేలా చూడాలని ఆదేశించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు విధులు నిర్వర్తించాలన్నారు. కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా మాట్లాడుతూ, జిల్లాలో ఎన్నికలకు సంబంధించిన అన్ని టీమ్‌లను ఏర్పాటు చేశామని, అధికారులు, సిబ్బంది ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు. అనంతరం జిల్లా మానిటరింగ్ సెల్, కంట్రోల్ రూం, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్‌ను ఎన్నికల వ్యయ పరిశీలకుడు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు మధుసూదన్, ఆనంద్ కుమార్, జిల్లా ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి సత్యనారాయణ, డిప్యూటీ సీఈవో రఘువరన్, ఆదాయ శాఖ అధికారులు, ఏఈవోలు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

నంచర్ల రామాలయంలో పూజలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కేక్ కట్ చేసి.. అభిమానం చాటి

- ఘనంగా బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ జన్మదిన వేడుకలు

పెగడపల్లి, ఏప్రిల్ 20: మండలంలో బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ జన్మదిన వేడుకలను శనివారం పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నాయకులు కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి పెట్టారు. నంచర్లలోని సీతారామచంద్రస్వామి ఆలయంలో బీఆర్ఎస్ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో బారీ మెజార్టీతో గెలుపొందాలని స్వామి వారిని వేడుకున్నారు. అలాగే, పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ యూత్ మండల ప్రధాన కార్యదర్శి నాగుల రాజశేఖర్‌గౌడ్ జన్మదిన వేడుకలను సైతం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి వెంకన్న, వైస్ ఎంపీపీ గంగాధర్, నాయకులు నరేందర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, కరుణాకర్‌రావు, రాజేశ్వర్‌రావు, స్వామి, తిరుపతినాయక్, శ్రీనివాస్, షకీల్, జానీ, రమేశ్, సత్యనారాయణరెడ్డి, లక్ష్మీనారాయణ, ప్రదీప్, గంగాధర్, లక్ష్మణ్, పద్మ తదితరులు పాల్గొన్నారు.

కూలి రేట్లు పెంచాలని సమ్మె నోటీస్

ఆర్డీవోకు వినతి పత్రం ఇస్తున్న హమాలీ కార్మికులు

కోరుట్ల, ఏప్రిల్ 20: వాణిజ్య, వ్యాపార దుకాణాల్లో పని చేసే హమాలీ కార్మికులకు కూలి రేట్లు పెంచాలని సమ్మె నోటీస్ అందించినట్లు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సుతారి రాములు తెలిపారు. పట్టణంలోని సీ ప్రభాకర్ భవన్‌లో శనివారం హమాలీ కార్మికుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, రెండేళ్ల క్రితం వ్యాపార వర్గాలతో చేసుకున్న కూలి రేట్ల ఒప్పంద గడువు ముగిసిందన్నారు. కొత్తగా కూలి రేట్లు పెంచాలని డిమాండ్ చేస్తూ ఇచ్చిన నోటీసులకు స్పందన లేదన్నారు. సమస్య పరిష్కారం కోసం ఈనెల 22 నుంచి నిరవధిక సమ్మె చేపడుతామని వ్యాపార వర్గాలకు, ఆర్డీవోకు సమ్మె నోటీస్ అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో హమాలీ సంఘం నాయకులు మహ్మద్ గౌస్, షరీఫ్, శ్రీనివాస్, శంకర్, కృష్ణయ్య, సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
HOUSE FOR SALE

★కరీంనగర్ రేకుర్తి హైవే అతి సమీపంలో గల ఇండిపెండెంట్ హౌజ్ అమ్మబడును. వివరాలకు సంప్రదించండి సెల్ నెంబరు: 9440322254.
NTK-00000
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K Ph: 9640258899/9640468899
NT-311829
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

ఎన్నికల నిబంధనలను పాటించాలి

ఇబ్రహీంపట్నం: గండి హనుమాన్ చెక్‌పోస్టు వద్ద వాహనాన్ని తనిఖీ చేస్తున్న అదనపు ఎస్పీ వినోద్‌కుమార్

మల్లాపూర్, ఏప్రిల్ 20: ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని అదనపు ఎస్పీ వినోద్‌కుమార్ సూచించారు. మండలంలోని ఓబులాపూర్‌లో పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును శనివారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా సరిహద్దు ప్రాంతంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సూచించారు. అనంతరం చెక్‌పోస్టు వద్ద రికార్డులను పరిశీలించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో మెట్‌పల్లి సీఐ నవీన్, ఎస్ఐ కిరణ్‌కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 20: అక్రమంగా డబ్బు, మద్యం, ఇతర వస్తువులు రానీయకుండా చెక్‌పోస్టుల నిర్వహణ దోహదపడుతుందని అదనపు ఎస్పీ వినోద్‌కుమార్ పేర్కొన్నారు. ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని గండిహనుమాన్ వద్ద అంతర్‌జిల్లా చెక్‌పోస్టును శనివారం ఆయన తనిఖీ చేశారు. రికార్డులతో పాటు పోలీసు సిబ్బంది పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ వినోద్‌కుమార్ మాట్లాడుతూ, ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు చెక్‌పోస్టులు కీలక పాత్ర పోషిస్తాయన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ అనిల్, సిబ్బంది పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల, ఏప్రిల్ 20: రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ, క్రీడా శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న ఉచిత వేసవి శిక్షణ శిబిరాల నిర్వహణకు కోచ్‌ల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ షేక్ యాస్మీన్ బాషా ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 10 చోట్ల మే ఒకటి నుంచి 31వ తేదీ వరకు వివిధ క్రీడాంశాల్లో ఉచిత శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఔత్సాహిక కోచ్‌లు పూర్తి వివరాలతో ఈనెల 27వ తేదీ సాయంత్రం 4 గంటల్లోగా జిల్లా యువజన, క్రీడాశాఖాధికారి కార్యాలయంలో దరఖాస్తులు అందజేయాలని సూచించారు. వివరాలకు రమేశ్ కుమార్ సెల్ నంబర్ 97040 61725లో సంప్రదించాలన్నారు.

ఓఆర్ఎస్ ప్యాకెట్ల పంపిణీ

పారిశుధ్య కార్మికులకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇస్తున్న కమిషనర్ తిరుపతి

కోరుట్ల, ఏప్రిల్ 20: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో శనివారం పారిశుధ్య కార్మికులకు కమిషనర్ బట్టు తిరుపతి ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. వేసవిలో ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందించినట్లు కమిషనర్ తెలిపారు. కార్మికులు జాగ్రత్తలు తీసుకుంటూ విధులు నిర్వహించాలని సూచించారు. ఇక్కడ శానిటరీ ఇన్‌స్పెక్టర్ గజానంద్, పారిశుధ్య కార్మికులు ఉన్నారు. అలాగే, పట్టణంలో మున్సిపల్ ఆధ్వర్యంలో ఓటర్ అవగాహన కరపత్రాలను పంపిణీ చేశారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించే వారిపై సీ విజిల్ యాప్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, మెప్మా ఆర్పీలు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

పన్ను రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

మెట్‌పల్లి, ఏప్రిల్ 20: ఇంటి పన్ను ఈ నెలాఖరులోగా చెల్లించి ప్రభుత్వం కల్పించిన 5 శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలని మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్ మోహన్ కోరారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ, 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇంటి పన్ను ఈ నెల చివరిలోగా చెల్లించే యజమానులకు 5 శాతం రాయితీ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు వినియోగించుకొని, మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలని కోరారు.

హనుమాన్ ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

హనుమాన్ ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల రూరల్, ఏప్రిల్ 20: లక్ష్మీపూర్‌లోని హనుమాన్ ఆలయంలో శనివారం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం హనుమాన్ దీక్షాపరుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి హాజరయ్యారు. అన్నదాన కార్యక్రమంలో మంచి నీటి దాత రాజలింగంను ఎమ్మెల్యే సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెరుకు జాన్, ఏలేటి రాజిరెడ్డి, సత్తిరెడ్డి, రాజిరెడ్డి, నరేశ్, శ్రీనివాస్, భక్తులు పాల్గొన్నారు.

అప్రమత్తతతోనే అగ్ని ప్రమాదాల నివారణ

అగ్నిమాపక పరికరాల పనితీరును వివరిస్తున్న ఫైర్ సిబ్బంది

మెట్‌పల్లి, ఏప్రిల్ 20: అప్రమత్తతతోనే అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని అగ్నిమాపక కేంద్రం అధికారి మల్లికార్జున యాదవ్ పేర్కొన్నారు. అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా శనివారం ఫైర్ స్టేషన్‌లో అగ్నిమాపక పరికరాలు, వాటి పనితీరుపై విద్యార్థులు, స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. ఎస్టీవో శంకర్ ప్రసాద్, గంగాధర్ ఉన్నారు.

ఆదర్శ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

గొల్లపల్లి, ఏప్రిల్ 20: రంగోత్సవ్ ఫౌండేషన్ ముంబై ఆధ్వర్యంలో ఆన్‌లైన్‌లో ఇంగ్లిష్ హ్యాండ్ రైటింగ్, గ్రీటింగ్, కలరింగ్, కొలాజ్, టాటూ, ఫొటోగ్రఫీ, తదితర తొమ్మిది విభాగాల్లో అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించిన పోటీల్లో గొల్లపల్లి ఆదర్శ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. కాగా, విద్యార్థులను శనివారం ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

జగిత్యాల టౌన్, ఏప్రిల్ 20: విద్యార్థులు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని ఎంఈవో గాయత్రి సూచించారు. జిల్లా కేంద్రంలోని గోవిందుపల్లె గౌతమ ఆశ్రమ పాఠశాల వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో గాయత్రి మాట్లాడుతూ, విద్యార్థులు బాల్యం నుంచే చదువుపై శ్రద్ధ వహించినట్లయితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చన్నారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అన్నపూర్ణ, చైర్మన్ కైలాసం, ప్రిన్సిపాల్ నాగమణి, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు అమర్‌నాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ

కోరుట్ల, ఏప్రిల్ 20: పట్టణంలో శనివారం స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా కోరుట్ల రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ ప్రైవేట్ వాహనాలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా పలు పాఠశాలలకు చెందిన బస్సుల ఫిట్‌నెస్, వాహన ధ్రువీకరణ పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ పరిశీలించారు. ప్రైవేట్ వాహనాల యజమానులు ట్యాక్స్, పర్మిట్, ఇన్సూరెన్స్, తదితర పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే వాహన యజమానులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రవాణాశాఖ సిబ్బంది ఉన్నారు.

విద్యార్థికి అభినందన

వెల్గటూర్, ఏప్రిల్ 20: ఎండపల్లి మండలం గుల్లకోట జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థి మడ్డి వంశీ హ్యాండ్ బాల్ అకాడమీకి ఎంపికైనట్లు వ్యాయామ ఉపాధ్యాయులు మహేశ్, సాయికుమార్ తెలిపారు. వంశీని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రామచంద్రం, మాజీ సైనికుడు ముదిగంటి రమణారెడ్డి, ఒజ్జల చారిటబుల్ ట్రస్ట్ అధినేత ఒజ్జల మహేశ్, క్రీడాకారులు బాస మహేశ్, వంశీ, అక్షయ్, జీవన్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

క్యాన్సర్‌పై అవగాహన

ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 20: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో క్యాన్సర్‌పై శనివారం జిల్లా డిప్యూటీ డీఎంహెచ్‌వో ఎన్ శ్రీనివాస్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బ్రెస్ట్ క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ లక్షణాలు, నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి హరీశ్‌కుమార్, డీపీఎంవోలు హీరియానాయక్, వాళ్యనాయక్, సీహెచ్‌వోసీ విజయభాస్కర్, ఉదయప్రసాద్, కృపాకర్, రాజేందర్, హేమలత, ఉషా, సుశీల, నరేశ్, లక్ష్మణ్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

అన్నదాన సత్రానికి విరాళం

మల్యాల, ఏప్రిల్ 20: కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధానంలో ప్రతి రోజూ నిర్వహించే నిత్యాన్నదానానికి కరీంనగర్‌కు చెందిన వ్యాసబట్ట విరాట్-మణివల్లభ దంపతులు శనివారం రూ. లక్ష విరాళం అందజేసినట్లు ఆలయ ఈవో చంద్రశేఖర్ తెలిపారు. అన్నదాన సత్రం ఇన్‌చార్జి రాజేందర్‌రెడ్డికి దాత నగదు అందజేయగా, రసీదు ఇచ్చారు. ఆలయంలో దాతకు స్వామివారి దర్శనం అనంతరం అర్చకులు ఆశీర్వచనం చేశారు. కార్యక్రమంలో ఆలయ ఇన్‌స్పెక్టర్ సంపత్, లక్ష్మీరాజం, ధర్మేందర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం

మల్యాల, ఏప్రిల్ 20: మండలంలోని మద్దుట్ల గ్రామానికి చెందిన కట్ట పద్మ శుక్రవారం ఉదయం పొలం వద్దకు వెళ్లి వస్తానని ఇంట్లో చెప్పి వెళ్లింది. రాత్రి అయినా రాకపోవడంతో కుటుంబసభ్యులు తెలిసిన వారి, బంధువుల ఇండ్లల్లో వెతికినా ఆచూకీ దొరకలేదు. కుటుంబసభ్యులు శనివారం మల్యాల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ అబ్దుల్ రహీం తెలిపారు. పద్మ ఆచూకీ తెలిసిన వారు మల్యాల సీఐ సెల్ 87126 86818, ఎస్ఐ సెల్ నంబర్ 87126 86830కు సమాచారం ఇవ్వాలని కోరారు.

అంజన్న ఆలయంలో కొప్పుల పూజలు

అంజన్న ఆలయంలో కుటుంబసభ్యులతో కలిసి పూజలు చేస్తున్న బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్

మల్యాల, ఏప్రిల్ 20: కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధానంలో బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. పెద్దపల్లి ఎంపీగా గెలువాలని స్వామి వారి సన్నిధానంలో ముడుపు కట్టారు. కార్యక్రమంలో ఆలయ స్థానాచార్యులు కపీందర్, ప్రధాన అర్చకుడు జితేంద్రప్రసాద్, ఉపప్రధాన అర్చకుడు చిరంజీవస్వామి, ఆలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఆర్జిత సేవలు రద్దు

మల్యాల, ఏప్రిల్ 20: కొండగట్టు ఆంజనేయస్వామి ఆలయంలో హనుమాన్ చిన్న జయంత్యుత్సవాలను పురస్కరించుకొని ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు ప్రత్యేక ఆర్జిత సేవలు